ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -176 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం 4 అక్టోబర్ 2025

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు
# ఆర్థిక అండ
### ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...

- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందించే పథకానికి ఆమోదం
- అమరావతి అభివృద్ధి పనుల వేగవంతానికి ఎస్‌పీవీ ఏర్పాటు
- రాజధానిలో మిగిలిన భూముల సేకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- టెక్ హబ్‌ల ఏర్పాటుకు 'లిఫ్ట్' పాలసీకి అనుబంధ ప్రతిపాదనల ఆమోదం
- ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో కారవాన్ టూరిజం పథకానికి మంత్రివర్గం ఆమోదం





అమరావతి,**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశాలపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. మిగతా 2లో...

## ప్రపంచ పటం నుంచి
# తుడిచేస్తాం..



- రాజస్థాన్‌లో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పర్యటన
- ఉగ్రవాదం ఆపకుంటే పాక్‌ను తుడిచిపెడతామన్న సైన్యాధిపతి
- గతంలోలా ఈసారి సంయమనం చూపబోమని స్పష్టీకరణ
- పాకిస్థాన్ ఉనికిపైనే ఆలోచించేలా చర్యలు ఉంటాయని హెచ్చరిక
- ఎలాంటి పరిస్థితికైనా సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపు

2లో.



## అంబేద్కర్ విగ్రహానికి అవమానం..
## సీఎం చంద్రబాబు సీరియస్

- చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు
- విగ్రహం పక్కనున్న షెడ్డుకు మంట పెట్టడంతో ఘటన
- గ్రామంలో ఉద్రిక్తత, దళిత సంఘాల నిరసన
- ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

2లో.

## కొండారెడ్డిపల్లికి
## సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం రాకతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి



-వంగూరు**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-** విజయదశమిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లికి గురువారం చేరుకున్నారు. ఈనేపథ్యంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి చేరుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో...



2లో.

## సోషల్ మీడియాలో
## అసభ్య పోస్టుల కట్టడికి
### ఏపీ సర్కార్ కీలక చర్యలు

- ఐదుగురు మంత్రులతో కమిటీ వేసిన ఏపీ ప్రభుత్వం
- కమిటీలో లోకేశ్, సత్యకుమార్, నాదెండ్ల, కొలుసు, అనిత
- కమిటీకి కన్వీనర్‌గా పౌర సంబంధాల శాఖ కమిషనర్

## ఏపీలో ఇంటర్ పరీక్షల
## షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ పరీక్షలు
- జనవరి 27 నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- ముందస్తు ప్రణాళిక కోసమే షెడ్యూల్ వెల్లడి
- అవసరమైతే తేదీల్లో మార్పులు ఉండొచ్చని స్పష్టీకరణ
- అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి టైమ్‌టేబుల్




2లో.

## హైదరాబాద్ హెచ్ఐసీసీలో
# జిటో ఎగ్జిబిషన్

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర
కీలక వ్యాఖ్యలుచేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్



హైదరాబాద్,**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-** విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. మిగతా 2లో...

## అందరం కలసి ఉండాలన్నదే
# అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

హైదరాబాద్,**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. మిగతా 2లో...



# భారీ వర్షాలు
## ఉత్తరాంధ్ర జిల్లాల్లో నలుగురు మృతి

- భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం
- ఒడిశా వర్షాలతో వంశధార నదికి భారీగా వరద ప్రవాహం
- ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు సీఎం హెచ్చరిక

విశాఖపట్టణం**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-** ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వేర్వేరు ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మిగతా 2లో...



# ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం..

**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-**
భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, పాకిస్థాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టకపోతే, పాకిస్థాన్‌ను ప్రపంచపటం నుంచే లేకుండా చేస్తామని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. దేవుడి అనుమతి ఉంటే అలాంటి అవకాశం త్వరలోనే లభిస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
రాజస్థాన్‌లోని అనుప్‌గఢ్‌లో ఉన్న ఆర్మీ పోస్టును సందర్శించిన సందర్భంగా ఆయన సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసారి తాము గతంలోలా సంయమనం పాటించబోమని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0'లో ఉన్నట్లుగా కాకుండా, ఆపరేషన్ సిందూర్ 2.0లో పాకిస్థాన్‌పై మరింత తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.
భవిష్యత్తులో తాము తీసుకునే చర్యలు, పాకిస్థాన్ తన ఉనికి గురించి ఆలోచించేలా చేస్తాయని జనరల్ ద్వివేది వ్యాఖ్యానించారు. భూమిపై ఉండాలనుకుంటే పాకిస్థాన్ తక్షణమే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపాలని గట్టిగా చెప్పారు. ఈ సందర్భంగా సైనికులు ఎలాంటి పరిస్థితులకైనా సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### పాకిస్థానే కాల్పుల విరమణ కోరింది.. ట్రంప్ గొప్పలు చెప్పొద్దు: ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్

ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ కోసం పాకిస్థానే భారత్‌ను అభ్యర్థించిందని, ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం ఏమాత్రం లేదని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన అమెరికా తయారీ ఎఫ్-16, చైనా తయారీ జె-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ తెలిపారు. ఈ చర్యలో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశామని అన్నారు. భారత సైనిక శక్తిని, కచ్చితత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఆపరేషన్‌లో భారత విమానాలు ధ్వంసమయ్యాయంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అది కేవలం పాకిస్థాన్ పౌరులను తప్పుదోవ పట్టించేందుకు పాక్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారం అని కొట్టిపారేశారు. "మేం 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించాం. ఆ తర్వాత వారే (పాకిస్థాన్) కాల్పుల విరమణ కోసం అడిగారు" అని ఏపీ సింగ్ వివరించారు. దాదాపు 100 గంటల పాటు సాగిన ఈ ఘర్షణలో పాక్ క్షిపణులు, డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు.
భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఘనత తనదేనని, వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో తానే దీనిని సాధించానని ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాయుసేన చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే సమయంలో, భవిష్యత్ యుద్ధాల స్వరూపంపై కూడా ఆయన హెచ్చరించారు. "తదుపరి యుద్ధం గతంలో జరిగిన వాటికి భిన్నంగా ఉంటుంది. మనం ఇప్పటి నుంచే భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. గత నెలలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు భవిష్యత్ యుద్ధాలను నిర్దేశిస్తాయని చెప్పిన విషయం తెలిసిందే.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.

### అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024-29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు

ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# ముగిసిన దేవరగట్టు బన్ని ఉత్సవం.

## ముగ్గురు మృతి- ఐదుగురి పరిస్థితి విషమం -వంద మందికి పైగా గాయాలు

**హొలగుంద / కర్నూలు, (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)**
అరసాల పల్లకీలో ఊరేగే దేవతామూర్తుల పూజా ఉత్సవం, రక్తమోడే కర్రల సమరంగా మారింది. కర్నూలు జిల్లా హొలగుంద మండలంలోని దేవరగట్టు గ్రామంలో ప్రతీ ఏటా దసరా సందర్భంగా నిర్వహించే బన్నీ ఉత్సవం ఈసారి తీవ్ర హింసాత్మకంగా మారింది. మూడు గ్రామాల భక్తులు ఒకవైపు, ఏడుగ్రామాల భక్తులు మరోవైపు బద్దలయే కర్రలతో తలపడటంతో 100 మందికి పైగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల్లో ఒకరు హొలగుంద మండలం అరికెర గ్రామానికి చెందిన కోసిగి తిమ్మప్ప, ఆలూరు కి చెందిన నాగరాజు గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

**అర్ధరాత్రి బన్నీ యాత్ర ఆరంభం**
గురువారం అర్ధరాత్రి బన్నీ ఉత్సవం, భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైనా, క్రమేపీ ఉద్రిక్తతలకు దారి తీసింది.



దేవతామూర్తులు మాళమ్మ, మల్లేశ్వరస్వామి విగ్రహాలను తమ గ్రామానికి తీసుకెళ్లాలనే పోటీ మధ్య భక్తుల గుంపులు పరస్పరం తలపడ్డాయి.

**ఘర్షణ కేంద్రంగా మారిన క్షేత్రం**
భక్తుల మధ్య తలెత్తిన కర్రల సమరం ఈ క్రింది గ్రామాల మధ్య సాగింది
నెరణికి, కొత్తపేట, నెరణికి తండా ఈ మూడు గ్రామాలు, బిలేహాల్, ఆలూరు, సులువాయి, ఎల్లార్తి గ్రామాలు రెండు వర్గాలుగా విడిపోయాయి. ఈ వర్గాల మధ్య ఘర్షణను అరికట్టేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. .ఈసారి బన్నీ ఉత్సవానికి



రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. పర్వత ప్రాంతం, బాటలు సంకుచితంగా ఉండటంతో తలెత్తిన తోపులాట, ఉద్దండంగా ఉపయోగించిన కర్రలతో కొట్టుకున్న ఘటనలు తీవ్రతరంగా మారాయి.

**800 మందితో భారీ బందోబస్తు**
హింసాత్మక ఘటనలను అడ్డుకునేందుకు ముందస్తుగా 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడం, ఘర్షణ ఊహించదగిన స్థాయిలో ముదిరిపోవడంతో బందోబస్తు విఫలమయ్యినట్టు కనిపించింది.

# అంబేద్కర్ విగ్రహానికి అవమానం..
## సీఎం చంద్రబాబు సీరియస్

చిత్తూరు **అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-**
చిత్తూరు జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. దోషులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.
వివరాల్లోకి వెళితే... దేవళంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆనుకుని ఉన్న ఓ షెడ్డుకు కొందరు ఆగంతుకులు గురువారం రాత్రి నిప్పు పెట్టారు. ఈ మంటలు క్రమంగా విగ్రహానికి వ్యాపించడంతో విగ్రహం పాక్షికంగా దెబ్బతింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక దళిత సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**
ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జాతీయ నాయకుల విగ్రహాలకు అవమానం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు ఉన్నతాధికారులు దేవళంపేట గ్రామానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

అమరావతి,**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్‌లో 2026 సంవత్సరంలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డుశుక్రవారం ప్రకటించింది. విద్యార్థులు పరీక్షలకు ముందుగానే ప్రణాళికతో సన్నద్ధమయ్యేందుకు వీలుగా ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై మార్చి 24 వరకు కొనసాగుతాయి. విడుదల చేసిన టైమ్‌టేబుల్ ప్రకారం, ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24న మొదలవుతాయి. అన్ని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ గ్రూపులకు సంబంధించిన పూర్తి సబ్జెక్టుల వారీగా టైమ్‌టేబుల్‌ను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ **bie.ap.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
థియరీ పరీక్షల కంటే ముందే ప్రాక్టికల్ పరీక్షలను పూర్తి చేయనున్నట్లు బోర్డు తెలిపింది. జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. వొకేషనల్ కోర్సుల వారికి మాత్రం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. వొకేషనల్ ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో ఆదివారాలతో సహా నిర్వహిస్తామని పేర్కొంది. అయితే, ఇది కేవలం తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని ఇంటర్ బోర్డు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా స్పష్టం చేశారు. ప్రభుత్వ సెలవులు లేదా ఇతర కారణాల వల్ల తేదీలలో మార్పులు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో నలుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)
మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. విశాఖపట్నం నగరంలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మరొకరు వర్షాల కారణంగా మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువన ఉన్న ఒడిశా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నదులకు వరద పోటెత్తుతోంది. వంశధార నదిలోకి 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లి బ్యారేజీకి 44 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని శ్రీకాకుళం కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విరిగిపడిన చెట్లలో 90 శాతం వరకు తొలగించి, రహదారులను పునరుద్ధరించినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల్లో 90 శాతం విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్లు నివేదించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.

# కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం జమ్మి కార్యక్రమం, అలయ్ బలయ్ ను నిర్వహించారు. కాగా, కొండారెడ్డిపల్లి గ్రామానికి రూ.200 కోట్ల అభివృద్ధి పనులను చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో.. పాలశీతీకరణ కేంద్రం, బీసీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమిటీ హాల్, గ్రంథాలయం, గ్రామపంచాయతీ, పిల్లల ఆటస్థలం, పాఠశాల అదనపు గదులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ సిస్టమ్, అండర్ విద్యుత్తు, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్లాంటేషన్ ఇలా చెప్పుకుంటూపోతే 19 రకాల కార్యక్రమాలను విజయవంతం చేశారని గ్రామస్తులు తెలిపారు. త్వరలో వంగూరు మండలంలో సమీకృత భవనాలు, 30 పడకల ఆస్పత్రి, రెండు లైన్ల రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు అధికారులు తెలిపారు. సాయంత్రం రోడ్డు మార్గాన తిరిగి కొడంగల్‌కు చేరుకున్నారు.

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల కట్టడికి ఏపీ సర్కార్ కీలక చర్యలు
### ఐదుగురు మంత్రులతో కమిటీ వేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి,**అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో పెచ్చరిల్లుతున్న అసాంఘిక పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించేలా, మతాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండే పోస్టులను నియంత్రించేందుకు ప్రత్యేకంగా మంత్రులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మంత్రుల కమిటీ సామాజిక మాధ్యమాల నియంత్రణకు సంబంధించి రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాలు, నిబంధనలను రూపొందించనుంది. వివాదాస్పద, విద్వేషపూరిత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కంటెంట్‌ను అడ్డుకునేందుకు చర్యలు సిఫారసు చేయనుంది. కమిటీలో సభ్యులుగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనిత నియమితులయ్యారు. ఈ కమిటీకి సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరమైతే ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, నిపుణుల సలహాలు కూడా కమిటీ తీసుకునే అవకాశం ఉంది. ఈ కమిటీ వీలైనంత

# మహానందిలో ముగిసిన దసరా ఉత్సవాలు

## ఆకట్టుకున్న నృత్యాలు





**మహానంది, అక్టోబర్3, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది క్షేత్రంలో 11 రోజులు పాటు జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం పుర్ణాహుతితో ముగిసాయి. ముందుగా ఆలయంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాం బట్, హనుమంత శర్మ,ఋత్వికులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక దసరా పూజలు నిర్వహించారు. యాగశాల మంటపంలో ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి చేత యాగాలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం పుర్ణాహుతి జరిపారు. సాయంకాలం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహానంది సమీపంలోని ఈశ్వర్‌నగర్ కాలనీలో జమ్మి చెట్టు వద్దకు ఉత్సవమూర్తులను మేళతాళాలతో తీసుకొచ్చి గ్రామోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్నెంట్స్ శశిధర్ రెడ్డి, నీలకంటేశ్వర రాజు, సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకొన్న దసరా వేషధారణలు....** మహానందిలో జరిగిన విజయదశమి వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన యువకులు దసరా వేషాలు వేశారు. ఆలయం ముందు భాగంలో శక్తి, భద్రకాళి, మహిషాసురమర్దిని అలంకరణలతో నృత్యాలు నిర్వహించారు. ఈ నృత్యాలను చూసేందుకు చుట్టు పక్కల గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 3, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం నాడుపాణ్యం నియోజక వర్గం, కల్లూరు మండలంలోని, లక్ష్మీపురంలో సూపర్ సిక్స్ -సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, తెలుగుదేశం పార్టీ నాయకులు %ఒ% ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్-జి.నాగముని, అగ్రికల్చర్ జెడి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ ల డైరెక్టర్స్, బూతు క్లస్టర్, మండల కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు చైర్మన్లు, సింగల్ విండో చైర్మన్,గ్రామ మహిళలు, గ్రామ సర్పంచ్ లు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా అమ్మవారి నిమజ్జన ఉత్సవాలు





**ఆత్మకూరు, అక్టోబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** మండలంలో దసరా సందర్భంగా పలుచోట్ల ఆత్మకూరు వాసులు అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ఘనంగా ఉత్సవాలను జరుపుకున్నారు. దసరా సందర్భంగా పది రోజులు ఉత్సవాలను జరుపుకుని 11వ రోజు అనగా శుక్రవారం నాడు అమ్మవారికి ఘనంగా నిమజ్జనాలను జరిపారు. దీనికి అత్యధిక సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చి నిమజ్జనాన్ని జయప్రదం చేశారు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారు కూడా పాల్గొని ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# అక్రమ నిర్మాణాలను గుర్తించడంలో జాప్యం ఎందుకు?

## -నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)**

నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్ కార్యదర్శిలు, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించమని పదేపదే చెప్తున్నప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను వెల్లడించగా, వాటిపై చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల సహాయంతో గుర్తించిన అక్రమ నిర్మాణాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పనులు ఆదేశించడం జరిగిందని, ఇందులో నిర్లక్ష్యం వివరిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెక్‌లిస్ట్ ప్రకారం పత్రాలు ఉన్నాయా? అనే అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్‌ఆర్ఎస్) పథకంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్, డీసీసీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ పొదుపు





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం నాడుఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామపంచాయతీ యందు సూపర్ జిఎస్టి సూపర్ పొదుపు పై ప్రజలకు తెలియజేసిన ఎంపీడీవో, సర్పంచ్ %జ%.సుజాతమ్మ , ఎంపీటీసీ చికొండ శేషమ్మ, వార్డు మెంబరు మరియు పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఇంటింటి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# వేంపెంట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ వై.మాణిక్యమ్మ, సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్.













**పాములపాడు అక్టోబర్ 3 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సర్పంచ్- వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకల సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్-వై.మాణిక్యమ్మ, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ మహాత్మ గాంధీ మన భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారితో పోరాడి, దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని,అహింస మార్గంలో ఉద్యమించాలని చాటిచెప్పి, ప్రపంచానికి సత్య మార్గం చూపించారు. ఆయన ఆశయాలైన అహింసా, సత్యం మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవడాలని కోరారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అనుసరిస్తూ, సమాజంలో అహింస, సమానత్వానికి ప్రాచుర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఆదిరెడ్డి, గంటా.మధు సుధాకర్, బాలస్వామి, విక్రమ్ గౌడ్ , దరగయ్య, వార్డు నెంబర్ ఏసేపు, నాగరాజు,రమేష్ నాయక్, శీలం శేఖర్, ఏసేపు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కంచెలేని ట్రాన్స్ ఫార్మర్

## ప్రజలకు పెను ప్రమాదం



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 3,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణంలోని 2వ వార్డు తెరుబజార్ లోని టోపయ్య దేవాలయం రోడ్డులో కంచెలేని ట్రాన్స్ఫార్మర్తో మూగజీవాలతో పాటు కాలనీవాసులకు ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ప్రమాదకర పరిస్థితుల్లో ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలలు, దేవాలయాలు, కూరగాయల మార్కెట్లు, ఇతర జనావాస ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లకు ఫెన్సింగ్ వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 3,( రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరులో అనాథ వృద్ధురాలు ఎరుకల నాగమ్మ (70) భర్త మరణం తర్వాత ఒంటరిగా జీవించి, అనారోగ్యంతో రోడ్లపై నిద్రించి, గురువారం రాత్రి ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మరణించింది. పోలీసులు ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగినేటి నరసన్నకు సమాచారం అందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకోబులు, సామాజిక సేవ కార్యకర్త కదిరికోట షాలెమ్ తదితరులు పూలమాలలు వేసి కుర్ణీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించి మానవతావాదాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మల్లెపోగు అబ్రహం, టౌన్ ఉపాధ్యక్షులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం



**ఎమ్మిగనూరు,అక్టోబర్, 3,(రిపబ్లిక్ న్యూస్):**

మండలం కందనాతి గ్రామంలో దసరా మరుసటి రోజు చెన్నకేశవ స్వామి గుడి దగ్గర నుంచి ఊరి పొలమేరలో ఉన్న జమ్మి చెట్టు వరకు ఈ రథోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ రథోత్సవాన్ని నాలుగు ఊర్లలో ఉన్న కందనాతి, మసీదుపురం, వెంకటగిరి, మాస్మన్ దొడ్డి లో కుల మతాలకు అతీతంగా భక్తులు ఆయన మీద భారమేసి తొమ్మిది రోజుల నుంచి చెప్పులు లేకుండా, మంచంపై పడుకోకుండా వారి భాగస్వామి దగ్గర వేరుగ చాలా నిష్టగా ఉంటూ ఈ రతాన్ని భుజస్కందాలపై మోయడం జరిగింది. చెన్నకేశవస్వామి వికలాంగుడు అయినందున తన చెల్లెలు అయినటువంటి మారెమ్మని సంవత్సరానికి ఒకసారి దసరా పండుగ సందర్భంగా మాట్లాడడానికి,చూడడానికి వెళ్లే సందర్భంలో ఈరతోత్సవాన్ని నిర్వహించారని చరిత్ర చెబుతుందన్నారు గ్రామస్తులు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈరతోత్సవం లో పాల్గొనడం జరిగింది.

## శ్రీరాంపురంలో అంగరంగ వైభవంగా

# విజయదుర్గంబిక నిమిజ్జనం కార్యక్రమం





**కాకినాడ, అక్టోబర్ 2, రిపబ్లిక్ న్యూస్** యూ,కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో శ్రీ విజయ దుర్గంబికా అమ్మవారి నిమిజ్జం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా అమ్మవారికి గ్రామంలో వెలసిన అమ్మవారిని తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో గ్రామమంతా ఆనందంగా వర్ధిల్లాలని ప్రతిరోజు కుంకుమ పూజలు, నిర్వహించి చివర రోజు ఐదుగురు ముత్తైదువులు అమ్మవారి నిమిజ్జంకి బిందెలతో పసుపు కుంకుమ గంగాచలంతో అమ్మవారి ఊరేగింపుగా గ్రామమంతట డబ్బులు మేళాలతో అమ్మవారిని ఊరేగించారు ఈ కార్యక్రమంలో. గ్రామ ప్రజలు, వీర మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మిగనూరు అభివృద్ధికి

# సహకరించండి

## -ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 3,(రిపబ్లిక్ న్యూస్):**

కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ%ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ తో చర్చించినట్లు తెలిపారు. టెక్స్ టైల్ పార్క్, ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు గాజులదిన్నె ప్రాజెక్టు నిర్వహణ, పూర్తికి నిధుల కేటాయింపుపై చర్చించాని వెల్లడించారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ని కోరానన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసే సమయంలో

# వాస్తవలను పరిశీలించాలి..

## -ఎంపీ బస్తిపాటి నాగరాజు




**కర్నూలు ప్రతినిధి**

**(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3)**

ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసే సమయంలో వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పోలీస్ అధికారులను ఆదేశించారు.. కర్నూలు కలెక్టరేట్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నిర్వహించిన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. సమావేశంలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ , ఎస్టీ కేసుల పై సమీక్షించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ భవన మరమ్మతులకు తన ఎంపీ నిధుల నుంచి 25 లక్షల రూపాయలను కేటాయిస్తానని ఎంపీ తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆదోని ఎం.ఎల్.ఎ పార్థసారథి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన రైతులు





**బైరెడ్డిపల్లి అక్టోబర్ 03**

**రిపబ్లిక్ న్యూస్!**

బైరెడ్డిపల్లి మండలం కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో యంఎల్ఏ అమరనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి చెక్పోస్ట్ కూడలి వరకు రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు, వ్యవసాయ యంత్రాలపైన,పాల ఉత్పత్తుల పైన జీఎస్టీ తగ్గింపునకు గుర్తుగా రైతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు,టీడీపీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడు, సుబ్రమణ్యం శెట్టి, ఎంఆర్ఓ ప్రసన్న కుమార్,ఇంచార్జి ఎంపిడిఓ ఆనందబాబు, అగ్రికల్చర్ ఏఈ గీత కుమారి,సింగిల్ విండో ఛైర్మన్ నాగరాజు నాయుడు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను తనిఖీ చేసిన కలెక్టర్





**అనంతపురం ( మార్కెట్ ), అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శుక్రవారం మార్కెట్ యార్డ్ లో ముఖ్యముగా పండ్ల మార్కెట్ యార్డులో ఉన్న ఈనామ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఈనామ్ ద్వారా జరుగుతున్న చీనికాయల క్రయ విక్రయములు ఉపయోగముల గురించి విచారించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చీనికాయల వ్యాపారస్తులతో మాట్లాడుతూ చీనికాయల సీజనులో ఒక రోజుకు 1,500 నుండి 2,000 టన్నులు మార్కెట్ యార్డుకు వస్తున్నాయని తెలుసుకున్నారు. వచ్చే సీజన్లో రైతులు, వ్యాపారస్తులతో చర్చలు జరిపి కనీసం 200 టన్నుల చీనికాయలను ఇతర దేశాలకు ఎగుమతి చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మిగిలివున్న కవర్ షెడ్డు భాగమును పూర్తి చేయాలని, పాత గోదాములను కవర్ షెడ్డులుగా మార్చాలని వ్యాపారస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ ,సెలక్షన్ గ్రేడు సెక్రటరీ (ఎఫ్ ఏ సి) పి. రాఘవేంద్ర కుమార్, డిఈ మార్కెటింగ్ పి.రఘునాథ్, సెక్రటరీ గ్రేడు- 2 కె.రూపకుమార్, పండ్ల వ్యాపారస్థులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా గోపవరం సాయినాథ్ రెడ్డి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్)** :వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడుగా గోపవరం సాయినాధ రెడ్డి కి పదవి దక్కింది. ఈ సందర్భంగా శుక్రవారం గోపవరం సాయినాథ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేయడానికి పార్టీని నమ్ముకున్నవారికి పదవులు ఇస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాలకు చెందిన గోపవరం సాయినాధరెడ్డి కి పదవి లభించింది.ఈ సందర్భంగా గోపవరం సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి పదవులు వస్తాయన్నారు.వచ్చే సంస్థాగత ఎన్నికల్లో మరో మారు నంద్యాలలో మున్సిపల్ పీఠం దక్కించుకుంటామన్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో వైసిపి కార్యకర్తలు సైనికుడిలా గెలుపుకు కృషిచేయాలన్నారు.జగనన్న పేదలకోసం చేసిన పథకాలు ప్రతి ఇంటికి చేరవేసేలా పని చేయాలన్నారు.పార్టీలకు కార్యకర్తలే బలమని,ఆ బలాన్ని ఇంకా పెంచుకునేందుకు పదవులు రావడం మరింత బలాన్ని చేకూరుస్తుందని అన్నారు.పార్టీని నమ్ముకున్న నాకు మంచి గుర్తింపు ఇచ్చే పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అన్ని విధాలుగా సహకరిస్తున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## దోమలు నుండి రక్షించండి

### బ్లీచింగ్ పౌడర్ చల్లించండి





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 3, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం,ఓర్వకల్లు మండలం కోమరోలు గ్రామంలోనీ నూతనంగా ఏర్పడిన బీల్డింగ్స్ కాలనిలో చెత్త. దుర్వాసన ఉండటం వల్ల దోమలు విపరీతముగా ఉండటం వల్ల , దోమ కాటు వలన గ్రామంలో ని పిల్లలు, మరియు వృద్ధులు పెద్దలు, వివిధ రకాల మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి విష జ్వరాల బారిన పడుతున్నారు,కావునా కోమరోలు గ్రామంలోనీ చెత్త ను తోలగించాలని కోమరోలు గ్రామ పంచాయతీ సెక్రటరీకి,శానిటేషన్ విభాగం వారిని మరియు ఆరోగ్య శాఖ అధికారులను దోమలు లేకుండా తగిన చర్యలను తీసుకోగలరని, గమిషన్ పౌడర్ గాని, చెత్త కుప్పల దగ్గర బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఆరోగ్య కరమైన పరిసరాలను ఎలా ఉంచుకోవాలి అనే విషయం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మాతా శిశు సంరక్షణలో పురుషులూ భాగస్వాములు కావాలి

### -ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి



**అనంతపురం రూరల్, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** తల్లీబిడ్డకు పోషకాహారంతో పాటు వారి సంరక్షణా బాధ్యతలో పూర్తి స్థాయిగా పురుషులూ భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి అన్నారు. రూరల్ ప్రాజెక్టు పరిధిలోని సోములదొడ్డి అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ ఆదేశాలతో పోషణ మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా 'పురుషుల భాగస్వామ్యం-పోషణ ఛాంపియన్లుగా' పలువురిని సత్కరించారు. ప్రతి నెలా నిర్వహించే పోషణ వేడుక కార్యక్రమాలలో పురుషులు కూడా పాల్గొనేలా అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం







**ఓర్వకల్ ప్రతినిధి,అక్టోబర్ 3, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం నాడుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం నంద్యాల జిల్లా మార్గదర్శకంలో హ్యూమన్ అండ్ నాచరల్ రిసోర్సెస్ డెవలప్మెంట్ సొసైటీ ( HANDS) నందికొట్కూరు PU స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కలిగించారు . ఇందులో భాగంగా శుక్రవారం ఓర్వకల్లు హాస్పిటల్ నందు కరపత్రాలు, పోస్టర్స్ అందచేసి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది..?, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ART మందులు, APSACS app ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ,హ్యాండ్స్ సంస్థ %వా=ఔం% ప్రసన్న , PE శాంతమ్మ, మల్లేశ్వరి మరియు ప్రజలు పాల్గొన్నారు వారికి LED స్క్రీన్ ద్వారా తెలియచేశారు.

# కొత్త పథకానికి ఉమ్మడి ప్రభుత్వం శ్రీకారం.

### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు.

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని, ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి ప్రభుత్వం ఇవ్వనుందని. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారన్నారు.2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధిచేకూరుతుందని,సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించిందనీ, ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుందని,

గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టిందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారనీ, అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోందనీ, ఉమ్మడి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుందనీ,హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ది వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం టీడీపీ పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదనీ, అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోందన్నారు. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందనీ, అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టిందనీ, గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారనీ, గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవనీ, వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేదనీ, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించిందని, రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని, అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్ను కుదించిందనీ, నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించిందనీ, దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగిందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయనీ, అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందనీ, వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ను కూడా అందుబాటులోకి తెచ్చిందని, లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

# నిర్లక్ష్యం నీడలో ... ప్రభుత్వ వైద్యం

### డిమాండ్ల సాధనకు పీ హెచ్ సీ వైద్యులు నిరసన

### జిల్లా ఆసుపత్రులలో వైద్య సేవలు అంతంత మాత్రమే

### గ్రామీణ ప్రాంతాల రోగులు తీవ్ర అవస్థలు




**అనంతపురం (వైద్యం), అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం నీడలో వ్యవహరిస్తున్నారు. రోగులను కాపాడాల్సిన వైద్యులే నిరసన బాట పట్టారు. గ్రామీణ ప్రాంత రోగులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో అంతంత మాత్రమే వైద్య సేవలు అందుతున్నాయి.అందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (పి హెచ్ సి లు) వైద్య సేవలు స్తంభించాయి. ఇన్ - సర్వీస్ కోటా కుదింపును నిరసిస్తూ సమ్మె బాట పట్టారు. పి హెచ్ సి సేవలను బహిష్కరించిన వైద్యులు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంత వైద్యులు తమ సర్వీస్ లో 3 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత పీజీ వైద్య విద్యను అభ్యశించాడానికి 30 శాతం రిజర్వేషన్ కల్పించేవారన్నారు. ఈ సంవత్సరం కేవలం 15 శాతం కుదించి 7 శాఖలలో మాత్రమే పీజీ చేయడానికి వీలు కల్పించారని దీనికి జీవో నంబర్ 99 ని జోడించారన్నారు. అనంతరం ఈ జీవో ను రద్దు చేస్తూ కనీసం 20 శాతం ఇన్ - సర్వీస్ పీజీ కోట కల్పించి అన్ని శాఖల లో పీజీ ఉన్నత విద్య అభ్యశించాడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. దీర్ఘకాల సమస్యలను తమ న్యాయమైన నిర్దిష్ట కాల పదోన్నతులు వెంటనే అమలుపరచాలని, ఇప్పటికే చాలామంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ 25 ఏళ్ళు పైబడి ఇదే క్యాడర్ లో పనిచేసి రిటైర్డ్ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ఆరు సంవత్సరాలకు సీనియర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, 12 సంవత్సరములకు డిప్యూటీ సివిల్ సర్జన్, 18 సంవత్సరములకు సివిల్ సర్జన్ అలాగే 24 సంవత్సరములు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ లలో పదోన్నతి కల్పించాల్సి ఉందన్నారు. సెకండరీ హెల్త్ సర్వీసెస్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో ఈ క్యాడర్ కి సమానంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ లుగా పదోన్నతులు 2015-16 సంవత్సరం నుండి కల్పించారన్నారు.గత నెలలో సెకండరీ హెల్త్ సర్వీసులో కేవలం రెండు సంవత్సరాలు పూర్తయిన సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పదోన్నతి కల్పిస్తూ డిప్యూటీ సివిల్ సర్జన్ హోదా ఇచ్చారు. వీరికి కనీసం కంపెనీ ఉద్యోగిగా రెగ్యులర్ కూడా కాలేదు. కానీ ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య వైద్యులకు గత 25 సంవత్సరాలుగా ఎంట్రీ క్యాడర్ లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే పని చేయించుకుంటున్నారు తప్ప ఎటువంటి పదోన్నతి లేదని ఆర్థిక ప్రయోజనాన్ని దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఈ ప్రతిపాదన జి.ఓ. ఎంఎస్. ఎన్ ఓ.122, హెచ్ ఎం, ఎఫ్ డబ్ల్యూ (ఏ-2) విభాగం, 23.4.2008, జీ.వో. ఆర్ టి. నెంబర్.576, హెచ్ ఎం, ఎఫ్ డబ్ల్యూ (ఏ-2) విభాగం, 2.5.2008 ప్రకారం ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సిఫార్సులపై ఆధారపడి ఉందన్నారు. కమిటీ ప్రకారం డిప్యూటీ సివిల్ సర్జన్లు, సివిల్ సర్జన్ల ఖాళీలు పరిమితంగా ఉండటంతో, కొంతమంది వైద్యులు సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే పదవీ విరమణ అవుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.అందువల్ల కమిటీ నిర్ణయం మేరకు వైద్యులకు రెండు నిర్దిష్ట కాల వ్యవధిలో పదోన్నతులు ఇవ్వాలని తెలిపారన్నారు. మొదటగా 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత డిప్యూటీ సివిల్ సర్జన్గా, ఆ తర్వాత మరో 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత సివిల్ సర్జన్గా పదోన్నతి ఇవ్వాలని సూచించారు. ఖాళీల లభ్యతకు సంబంధం లేకుండా వారికి తమ స్థానంలోనే పదోన్నతి ఇవ్వాలి కోరారు. అనంతరం పదోన్నతి ఇచ్చిన తరువాత కూడా అధికారులు ఇప్పటి వరకు చేస్తున్న విధులనే కొనసాగిస్తారన్నారు. అప్పగించిన పనిలో ఎలాంటి మార్పు ఉండదని కూడా స్పష్టం చేశారు.

అనంతరం 2020లోని సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ కి నోషనల్ ఇంక్రిమెంట్ కల్పించాలని, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంకి అలవెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పి హెచ్ సి వైద్యులు అసోసియేషన్ ద్వారా జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ డాక్టర్. ఏ.లోకేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పీ హెచ్ సి డాక్టర్ల అసోసియేషన్ లోకేష్, శివ సాయి, మనోజ్, సురేందర్ రెడ్డి ,గణేష్, దిలీప్, పద్మ ,సుమన్ కుమార్, సుధాకర్ ,ప్రవీణ్ కుమార్ శివ శంకర నాయక్,జయ కుమార్ నాయక్, కేశవా నంద, మాధవ్, దేవేంద్ర నాయక్ ,నంద కిరన్,స్వాతి, ఆసియా,తరున సాయి, ప్రీతి,తేజస్విని, ఉన్నతి,శావని,ఎమీమ భూషణ్, సుస్మిత,లక్ష్మీ చందన, హనీషా తెహరినిషా పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** నగర పాలక సంస్థ, మున్సిపాలిటీలలో అమృత్ పథకం పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అమృత్ పథకం పనులు, టిడ్కో ఇళ్ల నిర్మాణం, తదితర అంశాలపై పబ్లిక్ హెల్త్, నగర పాలక సంస్థ, టిడ్కో అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 1.0 కింద రూ.15.35 కోట్లతో చేపట్టిన అనంతపురం వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ పనులు పూర్తికాగా, వచ్చే 30 రోజులు సరైన విధంగా ట్రయల్ రన్ పూర్తిచేయాలని పబ్లిక్ హెల్త్ ఈఈని ఆదేశించారు. ఈ స్కీం కింద అన్ని సరిగ్గా పని చేస్తున్నాయా అనేది నాణ్యతగా పరిశీలన చేయాలని, ట్రయల్ రన్ పూర్తి చేసి నగరపాలక సంస్థకు అప్పగించాలని, నవంబర్ మొదటి, రెండవ వారాలలో ఈ పథకం ప్రారంభించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ 1.0 కింద రూ.10.98 కోట్లతో చేపట్టిన గుంతకల్లు వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీం పనులు 98 శాతం పూర్తికాగా, మిగిలిన పనిని త్వరగా పూర్తిచేసి అక్టోబర్ నెలాఖరు నాటికి ట్రయల్ రన్ మొదలు పెట్టాలన్నారు. తాడిపత్రి వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ కి సంబంధించి పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు వారంలోపు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలన చేసి ఫిల్ట్రేషన్ ప్లాంట్, ఇతర పనులు చేపట్టడం, ఆర్డబ్ల్యుఎస్ స్కీమ్ తో ఇంటర్ కనెక్షన్ ఇచ్చే అవకాశాలను పరిశీలన చేయాలన్నారు. అనంతపురం సీవేజ్ అండ్ స్టెపేజ్ మేనేజ్మెంట్ యూనిట్, గుంతకల్లు సీవేజ్ అండ్ స్టెపేజ్ మేనేజ్మెంట్ పనులను, ఆయా మున్సిపాలిటీలలో చేపట్టిన ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీటిడ్కో) కింద 12,096 ఇళ్లను గ్రౌండ్ చేయగా, అందులో 9,744 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయగా, వాటిలో పూర్తిస్థాయిలో ఇళ్లలో సదుపాయాల కల్పన పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఇందులో మార్పులు, చేర్పులు చేయాలో చేయాలని, వచ్చే ఆరు నెలలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. టిడ్కో ఇళ్ల వద్ద సెక్యూరిటీ, ట్రాన్స్పోర్ట్, సర్వీసెస్ ఏర్పాటు, లబ్ధిదారులను షిఫ్ట్ చేసేందుకు వసతులను కల్పించడం కోసం కార్యచరణ తయారు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై షెడ్యూల్ తయారుచేసి విస్తృతంగా అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పబ్లిక్ హెల్త్ డిఈలు, మున్సిపల్ కమిషనర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శనివారం 4 అక్టోబర్ 2025

# గిన్నిస్ రికార్డు స్థాయిలో ఘనంగా దసరా మెగా కార్నివాల్ వాక్

### పాల్గొన్నా సీఎం చంద్రబాబు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా మహోత్సవాల సందర్భం గా విజయవాడ బందర్ రోడ్డులో నిర్వహించిన మెగా కార్నివాల్ వాక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమం రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచా నికి చాటిచెప్పేలా జరిగింది.
ఈ కార్నివాల్ వాక్‌కి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై, ప్రజలతో కలిసి సందడి చేశారు. అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎన్డీఏ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భం గా రాష్ట్ర పౌరులకిశుభాకాంక్షలు తెలిపారు. ఈ వాక్‌లో ఉదయ కృష్ణాజిల్లాకు చెందినమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధు లు కూడా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో 40కి పైగా కళా బృందాలు, 3 వేల మందికి పైగా కళాకారులు వివిధ ప్రదర్శనలు ఇచ్చారు. రాష్ట్ర సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు, ఊరేగింపు లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా అమ్మ వారి ఊరేగింపు ప్రజల్లో ఆధ్యాత్మిక శోభను కలిగించింది.
ఈ వాక్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం విశేషం. దేశవ్యాప్తంగా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ప్రేరణగా నిలిచే అవకాశం ఉంది. కార్నివాల్ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు, సాంస్కృతిక శాఖ అధికారులు సమర్థవంతంగా సమన్వయం చేశారు.

## ముప్పాళ్ళలో శోభాయమానంగా దసరా నిమజ్జనోత్సవం

### విశేష ఆకర్షణగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్3 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో శుక్రవారం నాడు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించే ఉత్సవయాత్రను గ్రామస్థులు ఆలంగారం చేసి, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ నిమజ్జ నోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, సత్తెనపల్లి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవయాత్రలో పాల్గొని ప్రజలతో కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని ఆరంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## విజయవాడ ఎక్స్‌పోలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ స్టాల్ ముఖ్యమంత్రి సందర్శన



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్3 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం మరియు విజయవాడ వైబ్రేట్ సంయుక్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాల సందర్భంగా గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విజయవాడ ఎక్స్‌పోలో, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడం గర్వకారణంగా నిలిచింది. ఈ స్టాల్ ద్వారా రైతులకు వివిధ ఆర్థిక సేవలు, సాంకేతిక సదుపాయాలు, మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభారంభించి, స్టాల్‌ను సందర్శించారు. ఆయనతోపాటు మాజీ మంత్రి, KDCC బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి స్వదేశీ వస్త్రాలు

### - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో స్థానిక టవర్ క్లాక్ దగ్గర ఆప్కో భవనం ముందర బిజెపి ఆధ్వర్యంలో ఖాధీ సంత నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ రాష్ట్ర సెల్స్ కన్వీనర్, ఆత్మ నిర్భర్ భారత్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చిరంజీవి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థికంగా బలమైన, ధృడమైన, ప్రపంచస్థాయిలో పోటీ పడగలిగే ఆత్మనిర్భర్ భారత్ కోసం పిలుపునిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్ అంటే కేవలం ఆర్థిక బలమే కాదు, ఇది స్వదేశీ భావన, ఆత్మనిర్భరత, మన పని, వస్తువుల పై గర్వం. ప్రపంచ సవాళ్లకు ప్రతిస్పందనగా మొదలైన ఈ ఆలోచన, నేడు జాతీయ ఉద్యమంగా మారి ప్రతి భారతీయుడిలో స్థానిక ఉత్పత్తుల మద్దతు పట్ల విశ్వాసాన్ని కలిగించిందన్నారు. స్థానిక ప్రాంతం నుంచి ప్రపంచ వ్యాప్తంగా యాత్రకు ప్రేరణనిచ్చిందని తెలియజేశారు. ఈ ఐదేళ్లలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా జరిగిన ప్రయాణాన్ని, ప్రతి ఇంటా స్వదేశీ ఆచరించేలా ప్రేరణ కలిగించి ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకావాలని, మన దేశ తయారీ వస్తువులు కొని భారతదేశం ఆర్థికంగా మరో అడుగు ముందు పోవడానికి మనమందరం కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మనం నిత్యం వాడే వస్తువుల్లో ఎక్కువ శాతం స్వదేశీ వస్తువులు కొనేలా ప్రతి ఒక్కరూ తమ జీవన ప్రయాణంలో మార్పులు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు దేవిరెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య లలిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్ మారుతి గోవింద్ ప్రసాద్, జిల్లా కోశాధికారి అయ్యన్న, జిల్లా కార్యదర్శి కవితా శర్మ,మండల అధ్యక్షులు లక్ష్మణ్, చిత్రాల రాజేష్, చంద్రమోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివ, గణేష్, ఆనంద్, చలపతి, నాగరాజు, ఆశావాది రవికుమార్, కాటమయ్య, నరేంద్ర, నారాయణస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డా.మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)**
జొన్నలగడ్డ గ్రామంలోని గట్టుముల వేమూరి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ కార్యక్రమంలో, మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కోట రామారావు, అలివేణి దంపతుల కుమారుడి పెళ్లికి, నందిగామ మాజీ శాసన సభ్యులు డా.మొండితోక జగన్మోహనరావు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు పలువురు పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. వివాహ

## పెద్దవరం గ్రామంలో నాన్ ఫెర్రస్ మెటల్ ఇండస్ట్రీ శంకుస్థాపన

### ఉద్యోగావకాశాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్3 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలంలోని పెద్దవరం గ్రామంలో శుక్రవారం నాడు నాన్ ఫెర్రస్ మెటల్ ఇండస్ట్రీ భూమిపూజ శంకు స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఈ పరిశ్రమ ప్రారంభం ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించను న్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడడం వలన ఆర్థికాభివృద్ధి గణనీయంగా వేగిస్తుంది. ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోంది. పెట్టుబడిదారులు ముందుకు వచ్చి మరిన్ని అవకాశాలను సృష్టించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనండి

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**
**టీడీపీ కార్యాలయంలో ఉరుసు ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ**
**కుల, మతాలకతీతంగా ప్రార్థించే దేవుడు అల్లావలి సాహెబ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం (రాంనగర్), అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
రాయలసీమలో ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవంలో కులమతాలకతీతంగా పాల్గొనాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. అల్లావలి దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటిని అర్బన్ టీడీపీ కార్యాలయంలో కలిశారు. ఉరుసు ఉత్సవాల్లో



పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతం ఆయన చేతుల మీదుగా ఉరుసుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు సమీపంలోని గట్టుమల్లయ్య కొండ వద్ద వెలిసిన అల్లావలి సాహెబ్ దర్గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇక్కడ కుల, మతాలకు అతీతంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కొలుస్తుంటారన్నారు. భక్తుల కష్టాలు, కోర్కెలు తీర్చే స్వామి పూజలందుకుంటున్నారన్నారు. అల్లావలి సాహెబ్ ఉరుసు ఉత్సవాలకు రాయలసీమలోనే ఒ?క ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 19 నుంచి 22వరకు జరిగి ఈ ఉరుసు ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేది ఆదివారం ఉదయం జెండానిషానితో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమవుతాయని 20న గంధం, 21న ఉరుసు, 22న జియారత్ ఉంటుందని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా అభివృద్ధి కమిటీ నిర్వాహకులు లింగమయ్య స్వామి, ప్రభాకర్, సూర్యనారాయణ, రసూల్ ఖాన్, పవన్ కుమార్, మల్లికార్జున, మున్నా, బోయ నాగ, లచ్చన్న, అనంతపురం అల్లావలి దర్గా బృందం తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవ్ వేడుకలు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఘనవిజయం

### "ప్రతి ఒక్కరి కృషి అభినందనీయం" - బొండా సిద్ధార్థ, బొండా రవితేజ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్3 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ" ఆధ్వర్యం లో నిర్వహించిన "విజయవాడ ఉత్సవ్ - వరల్డ్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ వాక్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం పలికారు తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్ధార్థ మరియు బొండా రవితేజ. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇంత విస్తృతంగా, ఇంత వైభవంగా విజయవాడలో దసరా వేడుకలు గతంలో ఎప్పుడూ జరగలేదు. ఈ ఘనోత్సవం విజయవంతంగా పూర్తవ్వడం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంది" అని తెలిపారు.13 లక్షల మందికి పైగా భక్తుల రాక దుర్గమ్మ దర్శనార్థం సుమారు 13 లక్షల మంది భక్తులు విజయవాడకు తరలి వచ్చారు. వారికి అన్ని అవసర మైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టరేట్ అద్భుతం గా




పని చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయం గా ఈ ఏర్పాట్లనుప్రశంసించారు.
పన్నెండు రోజులు %-% నాలుగు వేదికలు %-% అపూర్వ ప్రదర్శనలుఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బందర్ రోడ్ వరకు జరిగిన మెగా కార్నివాల్ లో 40కి పైగా కళాబృందాలు, 3 వేలకు పైగా కళాకారులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్ లో జరిగిన డ్రోన్ షో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన భక్తులు స్థానిక కళాకారుల ప్రదర్శనలను ఆస్వాదించారు.
ఉత్సవాలు %-% ఐక్యత, సంస్కృతి, అభివృద్ధికి నిదర్శనం విజయవాడ ఉత్సవ్ కేవలం ఒక పండుగ కాదు. ఇది విజయవాడ ప్రజల ఐక్యతకు, సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని యువ నాయకులు తెలిపారు. ఈ ఉత్సవాలు:విజయవాడకు ప్రత్యేక గుర్తింపునిస్తుందిఉత్సవాలను విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులు, పోలీసులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు మరియు నగర ప్రజలందరికీ బొండా సిద్ధార్థ, బొండా రవితేజ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ముగింపు మాట
ఈ విజయవాడ ఉత్సవ్ విజయవంతమైన మొట్ట మొదటి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని పెద్ద ఉత్సవాలు నిర్వహించి విజయవాడను సాంస్కృతిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని యువనాయకులు పేర్కొన్నారు.

## బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో చేయాలి

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగరాదు -జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ముందస్తు ప్రణాళికతో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్య సాయి సెంటర్ ట్రస్ట్ సభ్యులు, ఆదేశించారు.శుక్రవారం బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని పుట్టపర్తి పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కలసి ఏర్పాట్లపై పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు తొలుత శ్రీసత్యసాయి మందిరంలో వెస్ట్ గేట్ వద్ద ప్రముఖులు, విదేశీ భక్తులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా వేరువేరుగా దారులు డివైడ్ చేయాలని పలు సూచనలు జారీ చేశారు. అన్ని



ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని తెలియజేశారు. అనంతరం వడ్డీ వంక వద్ద, ఇండస్ట్రియల్ పార్క్ వద్ద హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎత్తు పల్లాలు ఉన్న ప్రాంతాలను చదును చేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీసత్యసాయి ఎయిర్ పోర్ట్ ను సందర్శించి ప్రముఖులు, వివి ఐ పిలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత



అధికారులకు సూచించారు. తదనంతరం శ్రీసత్యసాయి మందిరంలోని శ్రీనివా గెస్ట్ హౌస్, ప్రైమరీ స్కూల్, హిల్ వివ్యూ స్టేడియం తదితర ప్రాంతాలని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఎస్పీ విజయ్ కుమార్, డిఆర్డీఏ పిడి నరసయ్య, శ్రీసత్యసాయి ట్రస్ట్ సభ్యులు చలం, టిడిపి నేత ఆదినారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "సూపర్ GST - సూపర్ సేవింగ్స్"వ్యవసాయ మరియు అనుబంధ శాఖల జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్3 (రిపబ్లిక్ న్యూస్)**
తదుపరి తరం %GST% (2.0) సంస్కరణల ప్రయోజనాలను రైతులకు వివరించడానికి, తగ్గిన పన్ను రేట్ల వల్ల వ్యవసాయ రంగానికి కలిగే లాభాలను సామాజికంగా చాటిచెప్పేందుకు, "సూపర్ %+ూ% - సూపర్ సేవింగ్స్" అనే అవగాహన కార్యక్రమం 03.10.2025న జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కార్యాలయంలో నిర్వహించబడింది.
ఈ కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో నిర్వహించ బడింది. ఇందులో డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్, సీపీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, ఇతర అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుబంధం గా, 01.10.2025 మరియు 03.10.2025 తేదీలలో జిల్లాలోని రైతు సేవా కేంద్రాలలో ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనలు నిర్వహిం చబడ్డాయి.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

1. %GST% 2.0 సంస్కరణలతో ఏర్పడిన తగ్గిన పన్ను రేట్లు, సులభీకృత సమ్మతి ప్రక్రియ వలన రైతులకు కలిగే లాభాలపై స్పష్టమైన అవగాహనకల్పించబడింది
2. వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలులో %+ూ% తగ్గింపుతో రైతులకు లభించే ఆదా గురించి వివరించబడింది.ప్రదర్శనలో భాగంగా:ట్రాక్టర్లు, సూక్ష్మ సేద్య పరికరా లు, ఉద్యానవన ఉత్పత్తులు, పశుసంవర్ధక మరియు మత్స్య సంబంధిత పరికరాల ప్రదర్శన లు నిర్వహించబడ్డాయి.%GST% మార్పుల ముందు/తర్వాత ధరల పోలిక చూపిస్తూ కరపత్రాలు విడుదల చేయబడినవి. రైతులలో అవగాహన పెంపొందించేందుకు ఈ కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకి పన్ను తగ్గింపు లు వలన లభించే ప్రత్యక్ష లాభాలు స్పష్టంగా తెలియజేయ బడినవి. వ్యవసాయ రంగ అభివృద్ధిలో %GST%2.0 యొక్క సహకారం పట్ల రైతులలో విశ్వాసం పెరిగింది.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పెట్రోలు పోసి

# నిప్పంటించడం బాధాకరం

### -చౌడేపల్లి మండలం ప్రజా సంఘాలు

### చిత్తూరు జిల్లా వెదురుకుప్ప మండలం దేవళంపేట సర్కిల్ వద్ద ఘటన




**చౌడేపల్లి ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ 3 అక్టోబర్.** బహుజన్ సమాజ్ పార్టీ వసంతపల్లి సురేష్ చెక్కల రాము K V P S మండల అధ్యక్షులు వాసు CITU మండల కార్యదర్శి డాక్టర్ చంద్ర బహుజన సమితి ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి బస్టాండ్ శేకర రాజన్న బీసీ సంఘం యూనియన్ లీడర్ రాజన్న వెంకటరమణ ఎస్టి సంఘం నాయకులు యోగానందం దళిత నాయకులు. కూటమి ప్రభుత్వం టిడిపికి చెందిన సతీష్ నాయుడు అతని అనుచరులు తేజ బుజ్జి ఉమాపతి తదితరులు మానవత్వం మృగాలు లాగా ప్రవర్తించిన తీరు సభ్య సమాజంలో తలదించుకునేలా ఉంది ముఖ్యమంత్రికి కూడా బ్రతుకునిచ్చింది అంబేద్కర్ గారు ముఖ్యమంత్రి కి కూడా బ్రతుకు నిచ్చింది అంబేద్కర్ గారేనని ఈ మూరు?లకి తెలియక పోవడం చాలా దారుణం ఇలా దేశం మొత్తం అక్కడక్కడ ఈ ఘటనలు చోటు చేసుకుంటుండగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే వీరి వీరిని రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే అంబేద్కర్ అవమానిస్తూ దళితుల మానప్రాణాల రక్షణకు కరువైపోతుంటే సమాజం ఎటు పోతుందని ప్రతి ఒక్కరూ భారత పౌరుడు గమనించి ఇలాంటి ఘటనలు కార్యక్రమాలైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము

# బండమీదిపల్లిలో ఘనంగా దసరా సంబరాలు

-అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పల్లకిసేవా
-రావాణ కాష్టంతో బాణాసంచ కాల్చి వేడుకలు
-అలైబలైతో ఐక్యమత్య చాటుకున్న గ్రామస్తులు







**యాలాల అక్టోబర్ 03 (ప్రజా రిపబ్లిక్)** మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో గురువారం దసరా పండుగా సంబురాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని ఆడపడచులు, చిన్న, పెద్ద అందరు ఊరడమ్మ దగ్గర చేసుకొని సంబరాల్లో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీరాములు, సీతామాత, లక్ష్మణుడు, ఆంజనేయుడి వేశాధారణలో గ్రామస్తులు భజనలు చేస్తూ ధుర్గామాత అమ్మవారికి పల్లకి సేవా చేశారు. అంతకు ముందు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం రావణుడి సంహారం కోసం చిన్నారి రాములు భాణం ఎక్కుపెట్టి పదితలల రావణుడిని దహనం చేశారు. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున భాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆటపాటలతో అలరించారు. అనంతరం అలయ్‌బలయ్ నిర్వహించి గ్రామస్తుల ఐక్యమత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గడ్డలి రాంచంద్రమ్మ, గడ్డలి లక్ష్మయ్య, గ్రామ పెద్దలు కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము చంద్రయ్య, కొమ్ము అనంతయ్య, చెట్టుకింది అంజయ్య, కొమ్ము కృష్ణ, గడ్డలి నర్సిమలు, గడ్డలి పకీరప్ప, ఇందూరు విజయ్‌కుమార్, బలిజ బస్వరాజ్, వీరన్న, దత్తు నర్సిములు, దత్తు బాలప్ప, ఈడిగి ఆంజనేయులు, దౌల్తాబాద్ వెంకటేశ్, మంగలి లక్ష్మప్ప, బెస్త బసన్న, దత్తు లక్ష్మణ్, బొల్లె హన్మప్ప, పి. చంద్రప్ప, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ తెలంగాణ జడ్పిటిసి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఖాదీరాబాద్ రమేష్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి



**అక్టోబర్ 3 ( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్** మాజీ తెలంగాణ రాష్ట్రం మంత్రితన్నీరుహరీష్ రావు గారిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్రం జడ్పిటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్ బి ఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మఠం బిక్షపతి కలిసి మంత్రిగారికి దసరా శుభాకాంక్షలు తెలియపరుస్తూ అదేవిధంగా మంత్రి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు అందరికీ శు భాకాంక్షలు తెలుపుతూ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసి విజయం దిశగా తీసుకుపోవాలని ఇదే విజయదశమి మనకు ఆశీర్వాదం దుర్గామాత ఆశీస్సులు మనందరిపై ఉంచాలని ఆయన కొనియాడారు

# రామ రామ ఉయ్యాలో రామ రామ ఉయ్యాలో

## అంటూ రాయికల్లో పెద్ద ఎత్తున బతుకమ్మ పాటలతో కోలాటం..





**రాయికల్ పట్టణం,అక్టోబర్03, ( రిపబ్లిక్ న్యూస్)** బతుకమ్మ బతుకమ్మ అంటూ వీడ్కోలు పలికినా మహిళలు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య జరిగిన ఈ బతుకమ్మ రాయికల్ పట్టణం దానిమీదలోడు నలువీధులనుండి బయలుదేరి మహిళలు అంగడి బజార్లు వురూతలూగించే డిజె సౌండ్ మధ్య విద్యుత్ లైట్లో నడమా ఎంతో మహిళా ల డ్యాన్సులు చేస్తూ చిన్నపిల్లలతో సహా మహిళలు డాన్స్ చేయడం చూసి చిన్నపిల్లలతో సహా మహిళలు డాన్స్ చేయడం చూసి అందరూ మైమేకమై రాయికల్ ఇందిరానగర్ కొమురం భీమ్,శివాజీ విగ్రహాలా నుండి భరతమాత విగ్రహం గాంధీ చౌక్ నుండి వద్దెర కాలనీ ఇటిక్యాల ఎక్స్ రోడ్ దాకా మత్తడి వాడ నుండి అంగడి బజార్లో మునిసిపల్ వారు ఏర్పాటు చేసిన డిజె సౌండ్ మరియు విద్యుత్ దీపాల మధ్య ఒకేసారి 1500 మంది వరకు డ్యాన్సులు చేస్తూ నేరుగా మునిసిపల్ ఆఫీస్ మీదుగా రాయికల్ కేశవనాథ ఆలయం ముందుగా పెద్ద చెరువులోకి ప్రయాణమై అక్కడే బతుకమ్మ నీళ్లలో సాగిపొమ్మని మళ్లీ సంవత్సరం కలుస్తామని మహిళా మణులు వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమాన్ని మండలం నుండి తిలకించడానికి ఎంతో జనం రాయికల్ చేరుకున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన మహిళలకు రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు ఇలా ఉండగా బతుకమ్మ వేడుకల గురించి మున్సిపల్ వారు జనరల్ ఫండ్ నుండి దాదాపు నాలుగు లక్షలరూపాయలు ఖర్చు చేశారు

## రాయికల్ హరిజనవాడలో అమృత్వార్స్ ద్వారా పైప్ లైన్వేశారు పుడ్చటం మరిచారు????



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 3, ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో హరిజనవాడలో ప్రభుత్వ అమృత్వర్స్ ద్వారా మంజూర అయి పైపులు వేశారు పూడ్చడం మరిచారు ఈ విషయమై పలుమార్లు రాయికల్ మున్సిపాలిటీకి వై పోయి మునిసిపల్ కమిషనర్ మనోహర్ కు తెలిపారు అతను కాంట్రాక్టర్ పిలిచి వె%శీ%టనే పూర్తి చేయాలని అతనిని హెచ్చరించారు కానీ ఇంతవరకు పూడ్చలేక రోడ్డు మీద నిళ్లతో ఆ రోడ్డు నడవలేని స్థితిలో ఉన్నారు ప్రజలు ఈ విషయంలో కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని దసరా కన్నా ముందు ఈ విషయమై లికితపూర్వకంగా కమిషనర్ కు ఇచ్చామని వార్డు ప్రజలు అంటున్నారు ఏది ఏమైనా దసరా అయిపోయింది నవదుర్గ సమితి వారు దుర్గాదేవిని ప్రతిష్టించి నవరాత్రులు కూడా అయిపోయాయి ఇంతవరకు కాంట్రాక్టు ఎలాంటి పనిచేయడం లేదు ఇప్పటికైనా బైపాస్ రోడ్డు నుండి హరిజనవాడలో వెంటనే పూర్తి చేయాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు

## పోలీస్లు ఎస్ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా

# రాయికల్ మండలంలో దసరా వేడుకలు





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 3, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ఘనంగా దసరా వేడుకలు జరుపుకున్నారు ప్రతీ గ్రామం లో దుర్గదేవీ ని ఊరేగింపు గా గ్రామలా నాలు విధులగుండా గుండా చెరువు కొలనులో నిమజ్జనం చేసారు ప్రధానంగా దసరా అంటే గ్రామములో జంబీ కొట్టడం జంతువులను బలి ఇవ్వడంతప్పనిసరిగా ఉంటుంది అలాగే మోటార్ వాహనాలకు సైకిల్ మోటార్లా కు పూజలు చేయడం మేకలు కోళ్లను బలి ఇచ్చి ప్రత్యేకపూజలు చెయ్యడం ఓ ప్రత్యేకత!!అలాగే ఈరోజు రాయికల్ పట్టణం లో తరాత రాలు గా వస్తున్న సంప్రదాయం ప్రకారం కేశవ నాథ ఆలయంలో పూజలు చేసి మహిసురుణ్ణి బాణాలతోకాల్చడం తొ ప్రతి గ్రామము లో జరిగింది రాయికల్ పట్టణం లో కేశవనాథ దేవాలయం, అంగడి బజార్, అలాగే శివాజీవిగ్రహం దగ్గర మహిసాసురుణ్ణి కాల్చడముతో జంబీచెట్టుకు సవాద్వారా వచ్చినా పూజారి పూజలు చేసి జంబి ఆకును బంగారంగా అందరికి పెద్దలకు పంచడం తొ దసరా కార్యక్రమం పూర్తి అయాంది పట్టణలా నుండి విద్యార్థులు సాఫ్టేవర్ ఇంజనీయర్లు డాక్టర్ లు పలువురు గ్రామాలకు చేరి గ్రామలా ప్రజలతో మమేకయ్యాయారుఇది లా ఉండగా గాంధీ జయంతి సందర్బంగా జీవ హింస చేయా వద్దుఅనే నినాదం పని చెయ్యలేదు ప్రతి గ్రామములో యాదేచ్చగా జీవహింస జరిగింది మద్యము కూడా బ్లాక్ లో ఇష్టం వచ్చినంత దొరికింది ఎరులై పారిందిఇదిలా ఉండగా గాంధీ జయంతి సందర్బంగా పాలుగ్రామాలలో గాంధి విగ్రహానికి పూలదండలు వేసి జయంతి వేడుకలు జరుపు కొన్నారు పలు ప్రాంతాలలో ఘన%శీ%గా ప్రభుత్వఆఫిసులలో గాంధీవిగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మండలంలో ఎలాంటి అవంచానియా సంఘటన జరుగకుండా పోలీసులు ఎస్ యి సుదీర్ రావు ఆదేశాలతొ ఎ ఎస్ యి దేవాందర్ నాయకత్వము లో మండలాన్ని తన అధీనములో తీసుకొని కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసారు

## ఘనంగా ముగిసిన బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 3,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గ శాసనసభ్యులు గౌ?? శ్రీ డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించినటువంటి బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా ముగిసింది. మొదటి మరియు ద్వితీయ బహుమతులు ఆయన చేతుల మీదుగా అధిందించారు. మొదటి బహుమతి రూ. 30,016/- ఎమ్మిగనూరు 11, రెండవ బహుమతి రూ. 20,016/- గోనెగండ్ల పవర్ హిట్టర్స్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఐరన్ బండ భాష, ఆల్వాల సర్పంచ్ భాష గారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజషన్ వహించినటువంటి టీఎన్ఎస్ఎఫ్ రమేష్, జిలాని భాష, రాంపురం రఫీక్, ఐటీడీపి రవి గారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు శాసనసభ్యులు రాబోయే రోజుల్లో ఇంకా ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మలయ్య, మండల కన్వీనర్ తిరుపతయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమణ చౌదరి, టౌన్ అధ్యక్షులు రహమతుల్లా, జడ్పీహెచ్ చైర్మన్ రాంపురం రంజాన్, మాజీ మండల అధ్యక్షులు నజీర్ సాహెబ్, కైరవాడి సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, బందె నవాజ్, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, సొగనూరు జగదీశ్, సందీప్ నాయుడు, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్ ఇ సి సభ్యుడిగా

# సెంథిల్ కుమార్




**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3**
వైసీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుప్పానికి సెంథిల్ కుమార్ నియమితులయ్యారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న సెంథిల్ వైసీపీ హయంలో కుప్పం రెస్కో ఛైర్మన్గా పనిచేశారు. వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు 114 మందిని సభ్యులుగా పార్టీ అధిష్ఠానం నియమించింది.

## అంబేద్కర్ విగ్రహాలపై దాడి ఇటువంటి వారిని ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు డిమాండ్



**తిరుపతి రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3**నిన్న రాత్రి ఆంధ్రప్రదేశ్ చిత్తూర్ జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో గుర్తుతెలియైన దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటిచ్చి తగలబెట్టడం సిగ్గుచేటని, దుండగులను వెంటనే అరెస్ట్ చేసి ఈయొక్క రాష్ట్రం లో ఇలాంటి కార్యకలాపాలకి పాల్పడినటువంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టి 1989 వచ్చినటువంటి అట్రాసిటీ యాక్ట్ ఫైల్ చేసి కఠినంగా శిక్షించాలి అని, అలా శిక్షించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని మాల ఉద్యోగుల సంఘం లు,మాల సంఘాలు ఉద్యమం చేస్తాం అని అశోక్ బాబు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ అన్ని చోట్ల సీసీ కెమెరాలు పెట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి అని, మన భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి ప్రొటెక్షన్ కల్పించాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## గంగమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం ఓఎస్డి మధుసూదన్




**చౌడేపల్లి అక్టోబరు 03 రిపబ్లిక్ న్యూస్** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ను డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ ఎస్ డి మధుసూదన్, ఆయన సతీమణి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో ఉప కమిషన్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి రాజరాజేశ్వరిగా కొలువుతీరిన అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించారు. అనంతరం యాగశాలలో వివిధ హెూమాలందు పాల్గొన్నారు. వారికి అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ,పుంగనూరు చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పగడాల రమణ, పగడాల హరి,ఎన్ఆర్ఐ రాయల్ కుమార్, కూటమి పార్టీల నాయకులు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రాజరాజేశ్వరిగా కొలువుతీరిన బోయకొండ గంగమ్మ
### - ముగిసిన దసరా ఉత్సవాలు



**చౌడేపల్లి అక్టోబరు 03 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలు ముగిశాయి చివరి రోజున అమ్మవారు రాజ రాజేశ్వరి దేవిగా కొలువు తీరారు. ఉదయాన్నే ఆలయ అర్చక వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు అలంకరణ నిర్వహించారు. అనంతరం అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజున వాయల్పాడుకు చెందిన రఘురామిరెడ్డి,శ్రీదేవి ,వంశీ ప్రియ,సోమిత్ రెడ్డి, ప్రతి సంవత్సరము లాగునే ఈ సంవత్సరం సైతం రూ లక్ష రూపాయలు చెల్లించి ఉభయ దారులుగా పాల్గొన్నారు. అదే విధంగా తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణలు దసరా మహెూత్సవాలలో అన్ని అలంకరణలకు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఉభయ దారులను యాగశాలలో జరిగిన హెూమాలందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ ఆస్యక అధికార సిబ్బంది సేవలందించారు.

## మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీక దసరా
### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
### ఘనంగా విజయదశమి వేడుకలు




**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):** మండలం, పట్టణంలో గురువారం విజయదశమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే భక్తులు ఆలయాల వద్ద వాహన పూజ చేసుకునేందుకు, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన రాంలీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సప్త వ్యసన రాక్షసుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగులు వెదజల్లే బాణసంచా కాంతులు, సప్త వ్యసన దిష్టిబొమ్మ దగ్ధం తదితర కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారు స్థానిక వెంకటేశ్వర దేవాలయం తోపాటు ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మండల తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణ మున్సిపల్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంగిన అవుకు జలాశయం రివీట్ మెంట్



**అవుకు అక్టోబర్ 03 రిపబ్లిక్ (న్యూస్ )** అవుకు రిజర్వాయర్ తిమ్మరాజు కట్ట రివిట్మెంట్ మళ్లీ కుంగడంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రివిట్మెంట్ కుంగడంతో నల్ల మట్టిని కప్పి తాత్కాలిక మరమ్మత్తులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. జి ఎన్ ఎస్ ఎస్ మరియు ఎస్ఆర్బిసి కాల్వ ద్వారా నీరు అవుకు జలాశయంలోకి వచ్చి చేరడంతో నీటి సామర్థ్యం దాదాపుగా నాలుగు టీఎంసీలకు చేరుకుంది. గతంలో రివిట్మెంట్ కుంగిన ప్రాంతంలోనే రీవిట్మెంట్ మళ్లీ కుంగింది. కుంగిన ప్రాంతంలో నుంచి మట్టి కట్టల ద్వారా నీరు బయటకు వస్తోంది. అవుకు జలాశయం పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల లోతట్టు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## సిఎం ని కలిసిన ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి
### దసరా శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు, అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కలిశారు. గురువారం రాత్రి కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి దసరా సందర్భంగా కాంగ్రెస్ నాయకులను కలిసారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలోశ్రీనివాస్ రెడ్డి కలసి విజయ దశమి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తాండూరు రాజకీయ పరిస్థితులను శ్రీనివాస్ రెడ్డి తో ఆరా తీశారు. తాండూరు రాజకీయాలతో పాటు అభివృద్ధి లో తోడ్పాటు సహకారం అందించాలని అన్నారు.

## సిఎం నీ కలిసిన జిలానీ



**కొడంగల్ అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా పండుగ సందర్భంగా కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కలిసారు. ఈ మేరకు శుక్రవారం కొడంగల్ పట్టణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది జిలానీ మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆయుధ పూజ నిర్వహించిన పోలీస్ యంత్రాంగం



**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):**
విజయదశమి (దసరా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్టేషన్లోని ఆయుధాలకు, వాహనాలకు ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలందరికీ దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత శోభాయాత్ర
## రాజన్న యువసేన ఆధ్వర్యంలో



**అక్టోబర్ 2( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్**
అందోల్ మండలం అల్మైపేట గ్రామం నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గా మాత శోభాయాత్ర రాజన్న యువసేన ఆధ్వర్యంలో గ్రామస్తులు చిన్నలు పెద్దలు అందరి మధ్యలో నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్రలో నిమజ్జన కార్యక్రమంలో ఆట పాటలతో కోలాటాలు శివశక్తుల ఆటల పాటల మధ్యలో అందర్నీ ఉత్సాహపరిచే విధంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులు అందరి సహకారంతో రాజన్న యువసేన సభ్యులందరూ పాల్గొని శోభాయాత్రను ముగించుకోవడం జరిగింది

# ఊరిని బాగు చేయమని అడిగితే
## పైసలు అడుగుతున్న పంచాయతీ సెక్రటరీ



**అక్టోబర్ 3 ( రిపబ్లిక్ న్యూస్ ) నర్సాపూర్**
వివరలోకి వెళ్ళితే చిలిపిచేడ్ మండలం గంగారాం గ్రామంలో దోమలు కుట్టి అనారోగాలకు గురవుతున్నాము అని గ్రామ పంచాయతీ సెక్రటరీ అశోక్ సార్ దగ్గరకు వెళ్లి సార్ మోరీలు మరియు మోరి పక్కన వున్నా గడ్డిని తొలగించండి దసరా పండుగ వస్తుంది కదా విధి దీపాలు కూడా పెట్టించండి అని అడుగుతే నాదగ్గర డబ్బులు లేవు మీరు ఇవ్వాండి అప్పుడు చేయిస్తా అని దూర్సుగా మాట్లాడుతున్నారు మేము MPDOతో మాట్లాడి మా బాధలు చెప్పుతం అంటే ఎవరికైన చేప్పుకోండి cm కు కూడ చెప్పిన నేను భయపడను ఏంచేస్కుంట్టారో చేసుకొండి నేను ఎవరిని అనుకుంటున్నారు గంగారాం పంచాయతీకి నేను ఒక ఏజమానిని నాకు MPDO ఇస్తున్నారా జీతం లేక మీరు ఇస్తున్నారా నేను ఎవనికి బయపట్ట నేను సెక్రటరీ అంట్టే అశోక్ /అశోక్ అంట్టే సెక్రటరీ అని సినిమా డైలాగ్స్ చెప్తున్నాడుఇట్టి విషయాల పై పై ఆఫీసర్స్ తనను పరిగణలోకి తీసుకొని సెక్రటరీ అశోక్ సార్ పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గంగారాం ప్రజలమీద దయ తలచి ఇతనిని సస్పెండ్ చేయగలరని మాయొక్క విన్నపం మీరు ఎలాంటి చర్య తీసుకోలేని పక్షంలో జిల్లా కలెక్టర్ గారిని కూడా కలుస్తామని గ్రామస్థులు ఆందోళన చేస్తున్నారు....

## కాసీపేట 1 ఇంక్లైన్ లో నూతన పనులు ప్రారంభం



**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):**
ఏరియాలోని కాసీపేట 1 ఇంక్లైన్ లో నూతన పని ప్రదేశాలకు అనుమతులు లభించడంతో ఆ పనులను శుక్రవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ప్రారంభించారు. గని లోని 3ఎస్ - 13, 4 ఎస్ - 13 రెండు డిస్ట్రిక్ట్ లకు అనుమతులు లభించగా, వాటికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ముఖ్యఅతిథిగా హాజరై, పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన గనిలో పని ఉత్పత్తి తీసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలను, రక్షణతో కూడిన ఉత్పత్తిని వెలికి తీసి, సింగరేణికి మంచి పేరు తీసుకురావడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కాసీపేట గని ఎన్నో రికార్డులను సృష్టించిందని, మరలా గనికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఉద్యోగులు పనిచేయాలన్నారు. ఆలోచించి, ఓపికతో అనుభవం కలిగిన వారి సలహాలతో పని చేయాలని సూచించారు. క్రమశిక్షణకు కాసీపేట గనుల ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. సరైన పనిముట్లు ఉపయోగించి, నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. గనులలో ఉద్యోగుల గైర్హాజరు శాతం అధికంగా ఉందని, ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించి, కుటుంబానికి అండగా నిలవాలని, విధులకు రాకపోవడం వల్ల ఆర్థికంగా వెనుక బడిపోతామని, అదేవిధంగా దాని ప్రభావం సంస్థ ఉత్పత్తి పై సైతం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు, గని మేనేజర్ డి సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సర్వేయర్ ప్రభాకర్, ఇంజనీర్ రామకృష్ణ లు పాల్గొన్నారు.

## సీఎంపిఎఫ్, బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలి




**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):**
సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల సుమారు 80 వేల కుటుంబాలకు దసరా పండుగ సందర్భంగా పెన్షన్ సొమ్ము జమ చేయకుండా వ్యవహరించిన సీఎంపిఎఫ్, వివిధ బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రం శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాల్లో ప్రతిష్టాత్మకంగా ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సెలవులు లేని రోజులైనా 30 సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న బొగ్గు విశ్రాంతి పెన్షన్ దారులు సుమారు 80 వేల మందికి వివిధ బ్యాంక్ ఖాతాలో సీఎంపిఎఫ్ అధికారులు, ప్రతినిధుల ఇచ్చే పెన్షన్ జమ చేయకపోవడం వలన సింగరేణి విశ్రాంత కార్మికులు పండుగను సంబరంగా జరుపుకోలేకపోయారని, పెన్షన్ దారుల పస్తులు ఉంచే విధంగా సీఎంపిఎఫ్, బ్యాంక్ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. దీనిపై సీఎంపీఎఫ్ వివిధ బ్యాంకుల అధికారులపై న్యాయ విచారణ జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి నెల 1న పెన్షన్ దారుల ఖాతాలో పెన్షన్ సొమ్ము జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సిహెచ్ రామస్వామి, ఏ రాజేశం, లక్ష్మణ్, చంద్రయ్య, రెడ్డన్న, యాదవ్, లక్ష్మీనారాయణ, గ్యాని లు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో యువకులపై దాడి
### -కేసు నమోదు చేసిన పోలీసులు




**మందమర్రి, అక్టోబర్ 03 (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గురువారం ఇద్దరు యువకులపై కొంతమంది యువకులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు పట్టణ సిఐ కే శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపారు. శు క్రవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పాలచెట్టు ఏరియాలో ఉన్న పచ్చిక రవితేజ, బండ రాకేష్ అను యువకులపై పట్టణంలోని విద్యానగర్ కు చెందిన కొందరు యువకులు ఆటోల వచ్చి, ఆటో యూటర్న్ తీసుకునే సందర్భంలో అదే సమయంలో బైక్ మీద ఆ రోడ్ వెంబడి ఇద్దరు యువకులు ఆటో కు అడ్డు రాగా చిన్నపాటి విషయానికి ఘర్షణ కు దిగారు. తాగిన మైకంలో ఉన్న యువకులందరూ కలిసి, బాధితులపై చేతులు, కర్రలు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో పచ్చిక రవితేజ కు తలకు గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు పచ్చిక రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటోలో వచ్చి దాడి చేసిన యువకులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదైన వారిలో విద్యానగర్ కు చెందిన జిల్లపల్లి ఆకాష్ అలియాస్ బన్నీ, కోట మహేష్, రెండ్ల శ్రీకాంత్, దానబోయిన నవీన్ కుమార్, పులి సతీష్, జిల్లపల్లి ఆకాష్ స్నేహితుడు కలరు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జిల్లపల్లి ఆకాష్, అతని స్నేహితుడు పరార్ లో ఉండగా, మిగిలిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ గొడవలో గాయపడిన ఇద్దరు యువకుల్లో ఒక్కడైన బండ రాకేష్, అతని మరొక స్నేహితుడు బొంతల మురళి తో కలిసి కోట మహేష్ ను చేతులతో, కర్రతో గాయ పరచగా, దీనిపై సైతం కేసు నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతులు తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నేర ప్రవృత్తిని విడనాడకుండా కొనసాగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించి, అవసరమైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లి ధర పతనం

## కేజీ ఉల్లి కేవలం 50 పైసలు

- కర్నూలు మార్కెట్ యార్డ్ లో ముగిగి పోతున్న ఉల్లి
- కన్నీరు పెడుతున్న రైతులు
- రోడ్ల పక్కన పారబో స్తున్న రైతులు
- మార్కెట్ యార్డులో ఎటు చూసినా ఉల్లిపాయ రాశులు





**కర్నూలు బ్యూరో, అక్టోబర్ 3 (రిపబ్లిక్ న్యూస్):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస ధర కూడా రాకపోవడం తో రైతులు కన్నీరు మున్నీరుగా విల పిస్తున్నారు. క్వింటాల్ ఉల్లి కనీసం 100 రూపాయిలకు కూడా అమ్ముడు పోలేదు. దీంతో ఉల్లి రైతు నిండా మునిగిపోయాడు. రైతులు మార్కెట్ లోనే ఉల్లిని వదిలేసి వెళ్ళిపోయారు. అధిక వడ్డీలకు డబ్బులు కూడాతీసుకోవచ్చి పంట వేస్తే ధరలు లేక రైతు కుటుంబాలను రోడ్డు పాలు చేసింది. దీంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉల్లిని లారీల్లో ఎత్తి చెత్తలో పడేసి వెళ్లి పోయారు. ప్రభుత్వం నుంచి చవగ్గా ఉల్లిని కొన్న కొందర వ్యాపారులు, పాడైపోయిన ఉల్లిపాయలను ఏరించారు. మార్కెట్ యార్డులో ఇప్పటికీ వందల టన్నుల ఉల్లిపాయలు అలా పడి ఉన్నాయి.మరోవైపు రైతులు ఇప్పటికీ కొత్తగా లారీలు, చిన్న ట్రక్కుల్లో ఉల్లిపాయలు తీసుకువస్తున్నారు .కర్నూలు నుంచి కొంత దూరం ప్రయాణించిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా కనిపించే పంట చేలల్లో ఇంకా కొన్ని చోట్ల కాపుకొచ్చిన ఉల్లి , మరి కొన్నిచోట్ల ఉల్లిని కోయకుండా పొలంలోనే ఉంచిన దృశ్యాలు, కొన్ని పొలాల్లో గొర్రెలు ఉల్లిని మేస్తున్న దృశ్యాలు కనిపిస్తాయి. వారం క్రితం వరకూ కర్నూలు పరిసరాల్లో, ఎక్కడ చూసినా రోడ్లపక్కన ఉల్లిపారేస్తున్న వీడియోలు, ఉల్లిపంటను రైతులు దున్నేస్తున్న దృశ్యాలు కనిపిస్తాయి. ఉల్లి ధర ఒక దశలో కేజీ అర్ధ రూపాయి మాత్రమే పలికింది.కానీ తెలుగు రాష్ట్రాల్లోని చాలా మార్కెట్లలో ఉల్లిపాయ ధర కనీసం కేజీ రూ.20కి తక్కువ లేదు. మరోవైపు కర్నూలు మార్కెట్లో ఉల్లిపాయలు గుట్టలుగా పేరుకుపోతే వాటిని లారీల్లోకి ఎక్కించి చెత్తకుప్పల్లోకి తరలిస్తున్నారు.



ఉచితంగా ఇచ్చినా ఆ ఉల్లి ఎవరూ తీసుకోవడం లేదు. అటు రైతు, ఇటు వ్యాపారి సంతోషంగా లేదు, కొనేవారికీ చవగ్గా రావడం లేదు.కర్నూలు ప్రాంతంలో ఈ ఏడాది ఉల్లి దిగుబడి పెరిగిందికర్నూలు జిల్లాలో ఉల్లి బాగా పండిస్తారు. అక్కడ కొద్దిగా నీరు ఉన్న పొలాల్లో ఒక రకం, నీరు తక్కువ ఉన్న పొలాల్లో మరో రకం ఉల్లి పండిస్తున్నారు.ప్రస్తుతం నీటి సౌకర్యం ఉన్న పొలాల నుంచి ఉల్లి మార్కెట్లోకి వచ్చింది.అయితే ఈసారి పంట భారీ ఎత్తున, ఊహించిన దానికంటే ఎక్కువ మొత్తంలో కర్నూలు మార్కెట్ కి వచ్చింది.2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకూ 1 లక్షా 49 వేల 132 క్వింటాళ్ల ఉల్లి కర్నూలు మార్కెట్ కి వచ్చింది.అదే 2025 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు 24 వరకూ 2 లక్షల 3 వేల 618 క్వింటాళ్ల ఉల్లి వచ్చింది.గతేడాది ఇదే సమయంలో 2024 సెప్టెంబరులో కేజీ ఉల్లిపాయ ధర రైతుకు అత్యధికంగా 43 రూపాయలకు, సగటున 35 రూపాయలకు చేరుకుంది.2025 సెప్టెంబరులో అత్యధికంగా 13 రూపాయలకు, సగటున 5 రూపాయలకు వెళ్లింది.ధర పడిపోవడంతో, ప్రభుత్వం రంగంలోకి దిగి రైతులకు మద్దతు ధర ఇచ్చింది. వంద కేజీలు అంటే క్వింటాలుకు 1200, కేజీకి 12 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది.ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 20 వరకూ ఈ మద్దతుధర పథకం అమలైంది.ఈ స్కీమ్ కింద 1,272 మంది రైతులు తమ సరుకు అమ్మారు.ఆ తరువాత మద్దతు ధర ఆపేసి తాజాగా ఎకరాకు 20 వేల చొప్పున ఉల్లి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. గతేడాది కూడా కేజీ ఉల్లి రైతు దగ్గరే 55 రూపాయకు అమ్మారు. కానీ



ఈసారి వర్షాలు నిరంతరం కురవడం వల్ల ఉల్లి ధర పడిపోయింది. అధిక వర్షాలు ఉల్లికి నష్టం వచ్చింది.పొలాల్లో నీరు నిలవడం, పంట కోత సమయంలో కోత తరువాత వర్షాల వల్ల ఉల్లి ఆరడానికి అవకాశం లేకుండా పోయింది.

దిగుబడి బాగా పెరిగింది. కర్నూలు ప్రాంత ఉల్లి మంచి నాణ్యత ఉండి, బాగా ఆరబెడితే ఎక్కువ రోజులు నిలువ ఉంటుంది. కానీ తడిసిన ఉల్లి ఎక్కువ రోజులు నిలవదు. అందుకని వ్యాపారులు దీన్ని కొనడానికి ఇష్టపడరు. దీనికితోడు ఈసారి దిగుబడి కూడా పెరిగింది.

### "మహారాష్ట్రలోనూ ఇదే పరిస్థితి.

రెండు నెలలకు సరిపడా మహారాష్ట్ర ఉల్లి అందరి దగ్గరా అందుబాటులో ఉంది. మహారాష్ట్ర ఉల్లి పెద్దపాయలు ఉండడమే కాకుండా, ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. సాధారణంగా ఈ సీజన్ వచ్చేసరికి మహారాష్ట్ర ఉల్లి స్టాక్ అయిపోయి, కర్నూలు ఉల్లి రావాలి. కానీ వారి స్టాక్ డిసెంబరు వరకూ రావచ్చంటున్నారు. మహారాష్ట్ర ఉల్లి ఆరు నెలలైనా నిల్వ ఉంటుండగా, కర్నూలు ఉల్లి 20 రోజులకు మించి ఉండకపోవడం కూడా ఒక సమస్య. సాధారణంగా కర్నూలు ఉల్లి నాణ్యమైనది వస్తే ఒడిశా, బెంగాల్ తో పాటు బంగ్లాదేశ్ కు ఎగుమతి అవుతుంది. "ఆగస్టు 25న ఒకేరోజు 35 వేల బస్తాల ఉల్లి కర్నూలు మార్కెట్ కి వచ్చింది. మార్కెట్ సామర్థ్యమే 15-20 వేల బస్తాలు. అప్పటి నుంచి నిరంతరం వస్తూనే ఉంది. పైగా అప్పటి వరకూ కిలో 5 రూపాయల కంటే తక్కువ ధర రైతుకు దక్కుతుండగా, ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతుకు కనీసం కిలో 12 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. రోజూ వేల టన్నుల కొద్దీ ఉల్లి కర్నూలు మార్కెట్ కు రైతులు తెచ్చారు. మార్కెట్‌లో ఎవరూ ఉల్లి అడక్కపోవడంతో ప్రభుత్వం దాన్ని రైతు బజార్లకు సరఫరా చేసింది. కొంత పంటను హైదరాబాద్‌కు పంపించారు. అయినా చాలా మిగిలిపోయింది.మార్కెటింగ్ శాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, ప్రభుత్వం ఉల్లి కొంటుండడంతో రైతులు గ్రేడింగ్ చేయకుండానే మార్కెట్ కు తెచ్చారు.సాధారణంగా రైతులు దెబ్బతిన్న ఉల్లిపాయలను తొలగించి, మంచివాటిని బాగా తడి ఆరిన వాటిని సంచుల్లో నింపుకుని మార్కెట్ కు తెచ్చి వ్యాపారులకు విక్రయిస్తారు.వాటి నాణ్యతను బట్టి వ్యాపారులు ధర ఇస్తారు.కానీ రైతు తెచ్చిన సరకు ఎలా ఉన్నా, ప్రభుత్వం తిరస్కరించదన్న ధీమాతో గ్రేడింగ్ చేయకుండా గంపగుత్తగా ఉల్లి సంచుల్లో నింపేసి తెచ్చారు రైతులు.

దాంతో చాలా వరకూ ఉల్లి నిల్వ చేయడానికి వీలు లేకుండా పెద్ద ఎత్తున కుళ్లిపోయింది. ఉల్లిలో ఒక గడ్డ చెడిపోతే చుట్టూ ఉన్నవి కూడా చెడిపోతాయి. రైతులు డబ్బు తీసుకుని మార్కెట్లో ఉల్లి వదిలేసి వెళ్లారు.

చివరకు ప్రభుత్వం ఆ ఉల్లిపాయల్ని తక్కువ ధరకు అమ్మగలిగినంత అమ్మి మిగిలిన వాటిని డంపింగ్ యార్డులో చెత్తలాగా పారేయాల్సి వచ్చింది.

ఓ దశలో ఉల్లి ఉచితంగా ఇస్తున్నారన్న ప్రచారంతో జనం ఎగబడ్డారు.

కానీ ఇప్పుడు అయితే ఎవరూ ఆ ఉల్లిపాయలను తీసుకువెళ్లే పరిస్థితి లేదు.

కర్నూలు ఉల్లిపాయ అసలు తడి లేకుండా సగటున 25 రోజులు మాత్రమే నిల్వ ఉండగలగడం, ఇప్పుడు వచ్చిన స్టాక్ లో తడి ఉండడం వల్ల దూర ప్రాంతాలకు ఎగుమతికి అవకాశం లేకుండా పోయింది.

గతేడాది ఉల్లికి కిలో 55-60 రూపాయల వరకూ రైతులకు దక్కడంతో ఈసారి భారీ విస్తీర్ణంలో ఉల్లి సాగు చేశారు.దీంతో ఆ ప్రభావం ధరలపై పడింది.

మద్దతు ధర కంటే ఎకరాకు 20 వేలు చొప్పున ఇచ్చి ఉంటేనే బావుండేదని కొందరు పెద్ద రైతులు భావిస్తున్నారు.తమకు మద్దతు ధర పథకం కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

# మీరు మారండి ...

## నేను మారితే మీరు ఇబ్బంది పడతారు...

### ప్రభుత్వ అధికారులకు కలెక్టర్ హెచ్చరిక...



అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్): జిల్లా పరిపాలన అస్తవ్యస్తంగా ఉండడంతో నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా అధికారులపై దిష్టి సారించారని మొన్న ఉరవకొండలో జరిగిన సంఘటన దృశ్య అర్థమవుతుంది. అనంతపురం జిల్లా లోని అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లుగా విధులు నిర్వహిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విషయంలో అలసత్వం ప్రదర్శిస్తూ పేద ప్రజలకు ఇబ్బందులు గురవుతున్న తరుణంలో నూతనంగా వచ్చి బాధలు చేపట్టిన కలెక్టర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఉరవకొండలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన పసిపాప విషయంలో వెంటనే చర్యలు తీసుకుని అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ప్రభుత్వ వైద్యులను సస్పెండ్ చేయడం పాఠకులకు తెలిసిన విషయమే. జిల్లాలోని రెవెన్యూ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ విద్యాశాఖ మరియు వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖల వంటి వాటిపై దృష్టి పెట్టారు. అలాగే సమాచార శాఖ అధికారులను పిలిపించుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అమలవుతున్నాయి వివిధ శాఖల నుండి నాకు సమాచారం కావాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు శాఖల పనితీరులు తెలియజేయాలని



సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు అప్రమతమై సంక్షేమ పథకాలు వాటి ఫైలు మూలన పడిన వాటిని వెతికి మరీ ఫైలు సిద్ధం చేస్తున్నారు. జిల్లా పరిపాలనలో భాగంగా కలెక్టర్ జిల్లాకు రాజు అవడంతో ఇకనైనా పరిపాలన గాడిలో పడుతుందని జిల్లా వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 'శ్రీ ఆదిశంకరులు'పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంత



**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయాత్మకు తేజోవంతమైన కాంతులు అందించిన జ్ఞానభాస్కరుడు శ్రీ ఆదిశంకరులు జీవిత చరిత్రపై 'శ్రీ ఆదిశంకరులు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ పి.రమేష్ నారాయణను కొనియాడారు. మహనీయుల చరిత్రను ఆధునిక సమాజానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ రమేష్ నారాయణ అనేక సాహిత్య రచనలు, జీవిత చరిత్రలు, ఆంగ్ల రచనలతో పాటు అనేక ఆంగ్లానువాదాలు చేశారని పేర్కొన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్‌లోనూ మరిన్ని రచనలు చేసి ఆధ్యాత్మిక సాహితీసృజనను నేటి తరానికి అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా'మహనీయ దైవప్రవక్త మహమ్మద్ (స)' పేరుతో ఇటీవల తాను రచించిన పుస్తకాన్ని కూడా అనంత వెంకటరామిరెడ్డికి రచయిత డాక్టర్ పి.రమేష్ నారాయణ అందించారు.

## వన్య ప్రాణులను కాపాడుకుందాం - అటవీ అధికారులు

### -కొనసాగుతున్న వన్యప్రాణి వారోత్సవాలు




**బండి ఆత్మకూరు, అక్టోబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** - వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బండి ఆత్మకూర్ మండల అటవీ అధికారులు సూచించారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని నారపు రెడ్డి కుంట,బరకాల కాలనీ గ్రామం,జిసి పాలెం బీట్ పరిధిలోని లింగాపురం గ్రామాల్లో అటవీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా బిట్ల సెక్షన్ ఆఫీసర్లు కాశీం నాయక్, ఎం.నాగరాజు లు అటవీ సెక్షన్లు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా అడవిలోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అడవిలో చెట్లు నరకడం, వన్యప్రాణులను వేటాడడం, అడవికి నిప్పు పెట్టడం వంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. అడవిలో పశువులు కూడా మేపరాదన్నారు. అడవిలో క్రూర మృగాలు ఉన్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని ఎవరు అడవిలోనికి వెళ్లరాదన్నారు. ఇందుకు సంబంధించి అటవీ సమీప గ్రామాల్లో హెచ్చరికలు చేస్తూ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అనుమానాస్పద ప్రదేశాలలో అటవీ అధికారులు నాకబంది నిర్వహించి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖకు ప్రజలు సహకారం అందించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ కుంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజేష్, ఫక్రుద్దీన్, ఉపాధ్యాయ సిబ్బంది, అటవీ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్

## రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన

### బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా

**నంద్యాల క్రైం, అక్టోబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు వాహన తనిఖీలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు ,సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 అందుబాటులో ఉంటుంది.అత్యవసర సమయంలో



ఎస్.ఓ.ఎస్.బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా



మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, లే-అవుట్లు, గ్రామ/ పట్టణ శివారు ప్రాంతాల్లోను, మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూన్న వారిపై పోలీసు అధికారులు డ్రోన్లతో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి











**సంగారెడ్డి జిల్లా స్టాఫర్,అక్టోబర్ 03రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలకు దసరా జంబిని పెట్టి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్.

**తిరుపతి రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3**



వెదురుకుప్పం మండలం, బొమ్మేపల్లి పంచాయితీ, దేవళం పేట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదేశ సమైక్యత, సమగ్రత, అఖండతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నిప్పు పెట్టడం బాధాకరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, పారదర్శకంగా విచారణ జరిపించాలన్నారు. అసలు నిందితులను గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తూరు జిల్లా పరిధిలో ఇటువంటి దారుణ సంఘటన జరగడం శోచనీయమన్నారు. ఈ విషయంలో రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు మంచిది కాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, అసలు నిందితులను పట్టుకుని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఆంధ్ర ప్రదేశ్, లోఅంబేద్కర్ గారి విగ్రహాలపై దాడిలోగురించి ప్రభుత్వం వెంటనే స్పందించాలి అంటూ బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్3**

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్నటువంటి అంబేద్కర్ గారి విగ్రహాలపై దాడి ఇటువంటి వారిని ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవింద్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ శాంతిపురం మండల కార్యదర్శి గణేష్,మరియు బహుజన సేన నాయకత్వం డిమాండ

నిన్న రాత్రి ఆంధ్రప్రదేశ్ చిత్తూర్ జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో గుర్తుతెలియైన దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటిచ్చి తగలబెట్టడం సిగ్గుచేటని, దుండగులను వెంటనే అరెస్ట్ చేసి



ఈయొక్క రాష్ట్రం లో ఇలాంటి కార్యకలాపాలకి పాల్పడినటువంటి వ్యక్తులపై

పీడీ యాక్ట్ పెట్టి 1989 వచ్చినటువంటి అట్రాసిటీ యాక్ట్ ఫైల్ చేసి కఠినంగా శిక్షించాలి అని, అలా శిక్షించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని బహుజన సేన మరియు కలిసి వచ్చే సంఘాలతో ఉద్యమం చేస్తాం బహుజనసేన రాష్ట్రపతి గోవిందప్ప హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ అన్ని చోట్ల సీసీ కెమెరాలు పెట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి అని, మన భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి ప్రొటెక్షన్ కల్పించాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని బహుజనసేన రాష్ట్ర కార్యదర్శిగోవిందప్ప తరపున డిమాండ్.

## ఖాజాపూర్ ను గత 15 రోజులుగా వేధిస్తున్న నీటి కొరత

# తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**సంగారెడ్డి అక్టోబర్ 03రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామంలో గత 15 రోజులుగా నీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా స్పందించకపోగా, ఇష్టం ఉన్నచోట ఫిర్యాదు చేసుకోవాలని సమాధానమిచ్చారు. తక్షణమే నీటి కొరతను తీర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కుప్పం క్రిస్టియన్ మైనారిటీ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్..





**కుప్పంరిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 3**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి పీటర్ నారాయణ ఆధ్వర్యంలో. కుప్పంలోని క్రిస్టియన్ మైనార్టీ హాల్లో క్రిస్టియన్ సోదరులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్ పాల్గొనడం జరిగింది. ఆయనకు కుప్పం క్రిస్టియన్ సోదరులు ఘన స్వాగతం పలికారు.కుప్పంలో మైనార్టీ క్రిస్టియన్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి. అర్జీ ద్వారా రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు కు తెలుపుతూ అందించిన కుప్పం నియోజకవర్గ పాస్టర్లు..

టిడిపి పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనార్టీలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మైనార్టీ క్రిస్టియన్ లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగిందని. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పాస్టర్లు పాల్గొనడం జరిగింది..

# డబ్బు డిమాండ్ చేసిన సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ సస్పెండ్

**సంగారెడ్డి జిల్లా స్టాఫర్,అక్టోబర్ 04రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఓ కేసు దర్యాప్తులో అవతలి వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసిన కారణంగా జిల్లా ఎస్పీ సీరియస్ అయ్యారు. మల్టీ జోన్-2 ఐజీపీ ఆదేశాలకు అనుగుణంగా శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డబ్బులు ఇవ్వలేక మనస్థాపానికి లోనైన వ్యక్తి నదిలోకి దూకి అదృశ్యమయ్యాడు. మిస్సింగ్ అయిన వ్యక్తి భార్య ఫిర్యాదుతో విచారణ జరిపి, ఉన్నతాధికారుల సిఫార్సు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతిని సహించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు





**సంగారెడ్డి అక్టోబర్ 03రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం

శంకరంపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి పంతులు మరియు శంకరంపేట్ పట్టణానికి చెందిన వార్డు మెంబర్లు మరియు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తు ఎల్లవేళ సమస్యల పట్ల స్పందించడం చూసి వారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో దసరా శుభ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూమురళి పంతులు గతంలో మా మాజీ స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారి మరియు వారు కూడా కాంగ్రెస్ పార్టీ తోనే పని చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.శంకరంపేట మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను అందరిని అడిగి వారి కోరిక మేరకు మురళి పంతులుగారు కాంగ్రెస్ పార్టీలో కి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ఎంతో మేలు జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల కోరిక మేరకే ఈరోజు మురళీ పంతులు గారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.మురళి పంతులు పైన అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారని వారు ఎక్కడైనా తప్పు చేస్తే నేను కూడా సహించేది లేదు ప్రభుత్వ భూమిని ఎక్కడైనా కబ్జా చేస్తే వారు సొంత నా పార్టీవారైనా సరే ఎవరైనా సరే నేను ఎప్పుడు ఎవ్వరిని ప్రోత్సహించను అని ఎమ్మెల్యే అన్నారు మురళి పంతులు వారి ఆధ్వర్యంలో ఇంకా భారీ చేరికలు ఉంటాయని నేనే ఒకరోజు శంకరంపేట్ మండలంలో పెద్ద ఎత్తున సభ పెట్టి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అగ్ర నాయకులను వీలైతే పిసిసి అధ్యక్షులను గారిని పిలిచి పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు అనంతరం మురళి పంతులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా %దీ=రా% పార్టీ కోసం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి కోసం ఎంతో కష్టపడి పనిచేశాను నా కష్టాన్ని గుర్తించలేకపోయారు మురళీ పంతులు అవేదన వ్యక్తం చేశారు నాపై కావలనే కొంతమంది కక్ష కట్టి దుష్ప్రచారం చేస్తున్నారని నేను ప్రభుత్వ భూమినీ కబ్జా చేసినట్టు నాపై నిందలు వేస్తున్నారని కానీ నేను ఎక్కడ ఒక గుంట కూడా ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదని ఎక్కడైనా కబ్జా చేసినట్టు నిరూపిస్తే నా సొంత పట్టా భూమిని ప్రభుత్వానికి ఇస్తానని మురళి పంతులు అన్నారు.నా పై నమ్మకం ఉంచి నన్ను పార్టీ లో చేర్చుకున్నందుకు పార్టీ అభివృద్ధికై అహర్నిశలు కష్టపడి పనిచేస్తనాని వారు అన్నారుఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ ముక్య నాయకులు తదితరులు ఉన్నారు.

## నారాయణఖేడ్‌లో

# ఘనంగా అలాయి బలాయి కార్యక్రమం

## జీఎంర్ టీం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ పట్టణంలో దసరా పండుగ శోభను మరింతగా పెంచుతూ గుజ్జపు మచ్చెందర్ గారి టీం ఆధ్వర్యంలో ఆలై బలై కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పట్టణంలోని కార్తికేయ బ్యాంక్వెట్ హాల్‌లో ఈ వేడుక వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఆలై బలై వేడుకలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ "దసరా పండుగ అనంతరం జరుపుకునే ఆలై బలై సాంప్రదాయ వేడుక తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబిస్తుంది. ఇది మతం, కులం, పార్టీ తేడాలు లేకుండా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువస్తుంది" అని పేర్కొన్నారు.పట్టణంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నారాయణఖేడ్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



